అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

పేద క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలను అందజేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అమరచింత, డిసెంబర్ 22: అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మండలకేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట పేద క్రైస్తవులకు ప్రభుత్వం అందించే క్రిస్మస్ కానుకల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేదలందరూ పండుగను అనందంగా నిర్వహించుకోవాలని ప్రభుత్వం క్రిస్మస్ కానుకలను అందజేస్తుందని, ప్రజలు సంక్షేమ పథకాలపై ఎటువంటి అనుమానాలు పెట్టుకోవద్దని అర్హులందరికీ త్వరలో అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, డిప్యూటీ తాసీల్దార్ అనురాధ, కౌన్సిలర్ సింధూ, ఆర్ఐ గోపాల్, నాయకులునా గరాజుగౌడ్, అరుణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

నర్సరీల్లో మొక్కలు పెంచే టార్గెట్ పూర్తిచేయాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

గోప్లాపూర్‌లో వననర్సరీ మొక్కలు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

పాన్‌గల్, డిసెంబర్ 22 : గ్రామాల్లోని వననర్సరీల్లో మొక్కలు పెంచే టార్గెట్‌ను పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ అన్నారు. మండలంలోని అన్నారంతండా, గోప్లాపూర్, చింతకుంట గ్రామాల్లో శుక్రవారం వారు పర్యటించి ఆయా వననర్సరీలు, పంచాయతీల రికార్డులను పరిశీలించారు. మండలంలోని వివిధ గ్రామాలకు కేటాయించిన వననర్సరీ మొక్కలు పెంచే నిర్వహణ సక్రమంగా ఉండేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీల్లో సంబంధిత రికార్డుల్లో వివరాలు నమోదు చేయాలన్నారు. సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీవో కురుమయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దోమల వ్యాప్తి చెందకుండా జాగ్రత్త వహించాలి

- జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి శ్రీనివాస్‌జీ

వనపర్తి, డిసెంబర్ 22 : ఇంటి పరిసరాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా ప్రజలు పరిశుభ్రత పాటించాలని జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి శ్రీనివాస్‌జీ సూచించారు. శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించి ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పీర్లగుట్ట ప్రాంతంలో పర్యటిస్తూ, ఆశ వర్కర్ల రికార్డులను పరిశీలించి ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని ప్రజలు నిర్వహించుకునేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. దోమల వ్యాప్తి తో మలేరియా, డెంగీ, చికున్‌గున్యా తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందన్నారు. ఇండ్లలో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా చూసుకొని దోమల లార్వా వృద్ధి చెందకుండా చూసుకొనేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఏఎల్‌వో టీమ్ సభ్యులు గంథం రాజు, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఆశ కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు కార్యాలయంలో అందజేయాలి

ఖిల్లాఘణపురం, డిసెంబర్ 22 : విద్యుత్ మీటర్ కలిగి ఉన్న ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన వారు కరెంట్ బిల్లును ఆధార్‌తో అనుసంధానం చేసేందుకు ఆధార్, కరెంట్ బిల్లు జిరాక్స్ కాపీలను మండల విద్యుత్ శాఖ కార్యాలయంలో అందజేయాలని విద్యుత్ శాఖ ఏఈ కొండయ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కరెంట్ బిల్లులకు ఆధార్ అనుసంధానం చేస్తామని తెలిపారు.

వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

వడ్డేపల్లి, డిసెంబర్ 22 : మండలంలోని ఉన్నత, ప్రాథమిక, కస్తూర్బా పాఠశాలలను శుక్రవారం ఎస్‌సీఈఆర్టీ రాష్ట్ర బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా బృందం సభ్యులు ఎఫ్ఎల్ఎన్ ఉన్నతి, రికార్డులను పరిశీలించారు. బృందం సభ్యుడు మహేశ్ మాట్లాడుతూ వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్రస్థాయి బృందం సభ్యులు రఘురాం, లక్ష్మీనర్సింహారావు, షేక్షావలి, ఎంఈవో నర్సింహ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ఖిల్లాఘణపురం, డిసెంబర్ 22 : జిల్లాకేంద్రంలోని బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో ఖిల్లాఘణపురం మోడల్ స్కూల్ ఇంటర్ విద్యార్థిని నీలావతి పాల్గొని ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వాణికుమారి తెలిపారు. విద్యార్థిని జనవరి 4 నుంచి 7వ తేదీ వరకు కర్ణాటకలోని కుర్గులో జరిగే జాతీయస్థాయి అండర్-17 హాకీ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

క్రీడారుడికి సన్మానం

వనపర్తి టౌన్, డిసెంబర్ 22: జిల్లాకేంద్రంలోని పుల్యాతండాకు చెందిన క్రీడాకారుడు విజయ్‌నాయక్ జాతీయ క్రీడలకు ఎంపిక కావడంపై శుక్రవారం టీమ్ స్పే నిర్వాహకులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో శాలువా, పూలమాలతో సన్మానించి అభినందించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో టీమ్ స్పే నిర్వాహకులు ప్రసాద్‌యాదవ్, యాదగిరి, సాయికిరణ్, వంశీ, మునేశ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073.
NT-314374

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్

వనపర్తి, డిసెంబర్ 22 : జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ తేజస్‌నందలాల్‌పవార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ అధికారులతో శుక్రవారం నిర్వహించిన వీసీలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అలాగే సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. జిల్లాలో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులు నాణ్యవంతంగా చేపట్టాలని, సకాలంలో పనులు అన్ని పూర్తి కావాలన్నారు. వనపర్తిలోని వివిధ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ల పరిధిలో కొనసాగుతున్న పనులు జాప్యం లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు పంచాయతీ రాజ్, ఆర్‌అండ్‌బీ, టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ, మున్సిపాలిటీ ఇంజినీరింగ్ పరిధిలోని శాఖల అధికారులు కలెక్టర్‌కు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో అధికారులు జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీర్ మల్లయ్య, డిప్యూటీ ఈఈ శ్రీనివాస్, డీఈ దానయ్య, మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహ, ఇంజినీర్లు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించాలి

- జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి

అధికారులతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి

పెబ్బేరు, డిసెంబర్ 22 : గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తెస్తున్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం పెబ్బేరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆవుల శైలజ అధ్యక్షతన జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు అధికారులు జవాబుదారీగా వ్యహరించాలని..సమస్యలను మండల సమావేశంలో ప్రస్తావించే వరకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. జూరాల ప్రాజెక్టు నీటితో సాగవుతున్న మిరప పంటకు అధికారులు సరిగా నీరు వదలడం లేదని పెంచికలపాడు, జనుంపల్లి సర్పంచులు గోవిందునాయుడు, రాజవర్ధన్‌రెడ్డి సభ దృష్టికి తెచ్చారు. ఆయన వెంటనే జూరాల ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడి పంటలకు నష్టం వాటిల్లకుండా వారానికొకసారి నీటిని వదలాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మ, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, తాసీల్దారు లక్ష్మి, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగాపూర్ మండలంలో..

శ్రీరంగాపూర్, డిసెంబర్ 22 : మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ గాయత్రి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి అందరూ సహకరించాలని సూచించారు. మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా పూర్తి చేయాలని సూచించారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో అసంపూర్తిగా మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్, తాసీల్దార్ మురళిగౌడ్, ఎంపీడీవో ప్రసన్న కుమారి, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువజనోత్సవాలతో వ్యక్తిత్వ వికాసం

- డీవైఎస్‌వో బీ.ఎస్.ఆనంద్

ప్రదర్శనఇ స్తున్న విద్యార్థినులు

గద్వాలటౌన్, డిసెంబర్ 22 : వ్యక్తిత్వ వికాసానికి యువజనోత్సవాలు ఎంతగానో దోహదపడాతయని డీవైఎస్‌వో బీ.ఎస్.ఆనంద్ అన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో శుక్రవారం జిల్లా స్థాయి యువజనోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలు, కళాకారులకు జిల్లా పుట్టినిల్లన్నారు. కళారంగంలో యువతను ప్రోత్సహించేందుకే ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చి జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలబెట్టాలని ఆకాక్షించారు.

అట్టహాసంగా ఉత్సవాలు

బాలభవన్‌లో నిర్వహించిన యువజనోత్సవాలు అట్టహాసంగా నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, కళాశాలల నుంచి వచ్చిన బాల బాలికలు వివిధ కళల్లో ప్రతిభ కనబర్చారు. జానపదం నృత్యం, జానపదగేయాలు, కథారచన, చిత్రలేఖనంతో పాటు పలు పోటీలను నిర్వహించారు. అనంతరం పోటీల్లో విజేతలుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పీడీలు బీసన్న, నర్సింహారాజు, నర్సింహాచారి, అధ్యాపకులు కృష్ణమూర్తి, హరినాగభూషణం, న్యాయనిర్ణేతలుగా వేణుగోపాలాచారి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న ఆర్డీవో, డీఎస్పీ

మల్దకల్, డిసెంబర్ 22 : ఆదిశిలాక్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర (తిమ్మప్ప) స్వామిని శుక్రవారం ఆర్డీవో చంద్రకళ, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ శ్రీనివాసులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాధికారులు, అర్చకులు వారికి స్వాగతం పలికారు. ఆనంతరం స్వామి వారికి వారు ప్రత్యేక పూజలు చేశారు. వీరికి స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరికృష్ణ, ఎస్సై కల్యాణ్ కుమార్, ఆర్ఐ రామకృష్ణ, అరవిందరావు పాల్గొన్నారు.

ప్రజాసేవలో యూనియన్ బ్యాంక్

- మూడు వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు

మల్దకల్, డిసెంబర్ 22 : మల్దకల్‌లో స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పురస్కరించుకొని మండలకేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తుల దాహర్తిని తీర్చేందుకు మూడు ట్యాంకర్లు ద్వారా నీటిని అందించడం హర్షించదగ్గ విషయమని పలువురు అంటున్నారు. శుక్రవారం బ్యాంక్ ఎదుట మూడు ట్యాం కర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు బ్యాంక్ మేనేజర్ గంగాధరం, ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, రైతు బంధు సమితి అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేయించి నీటి సరఫరాను కొనసాగించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఏడాది బ్యాంక్ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తుల దాహార్తి తీర్చడానికి ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందించడం అధికారులు దీనికి చొరవ చూపడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ ట్యాంకర్లు జాతరలోనే కాక గ్రామంలోని అన్ని వీధుల్లో కూడా ఇంటింటికీ తిరిగి నీటిని అందిస్తారని బ్యాంక్ మేనేజర్ తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అకౌంటెంట్ నాగేందర్, క్యాషియర్ అచ్యుత్, ఆర్డీవో శివ శంకర్, రిట్టైర్ క్యాషియర్ నాగరాజు, సిబ్బంది వెంకటమ్మ, ఆశన్న, రా మాచారి, రఘు, నరేందర్, రామ కృష్ణ, రాజు, దామ రామ లింగయ్య, చంద్రశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

హార్వెస్టర్ కింద పడి యువకుడు మృతి

నరేశ్‌యాదవ్(ఫైల్)

చిన్నంబావి, డిసెంబర్ 22 : హార్వెస్టర్ కిందపడి వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని వెల్లగొండ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకున్నది. గ్రామస్తులు కథనం ప్రకారం శ్రీరంగాపురం మండలం జానంపేట గ్రామానికి చెందిన నరేశ్‌యాదవ్ హార్వెస్టర్ ఆపరేటర్‌గా జీవనం సాగిస్తున్నాడు. అందులో భాగంగానే చిన్నంబావి మండలం వెల్లగొండ గ్రామంలో వరిపంట కోసేందుకు హార్వెస్టర్‌ను తీసుకెళ్లి నడుతున్నాడు. ఇంతలోనే హార్వెస్టర్ ముందుభాగంలో ఉండే వరికోసే మిషన్ ఆగిపోవడంతో మిషన్ కిందకి వెళ్లి మరమ్మతు చేస్తున్న సందర్భంలో ఒక్కసారిగా వరికోసే మిషన్ కుప్పకూలి నరేశ్ మీద పడింది. దీంతో నరేశ్ అక్కడిక్కడే మృతిచెందాడు. నరేశ్‌కు భార్య ఉంది. ఈ ఘటనపై ఎస్సై కృష్ణ ఓబుల్‌రెడ్డిని వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

బస్టాండ్‌లో 'అమ్మకు గౌరవం'

అమ్మకుగౌరవం గదిని ప్రారంభించినవా సవీ,వని తాక్లబ్ ప్రతినిధులు

ఆత్మకూరు, డిసెంబర్ 22: ఆత్మకూరు వాసవీక్లబ్, వనితక్లబ్ ఆద్వర్యంలో స్థానిక బస్టాండులో 'అమ్మకు గౌరవం' గదిని ప్రారంభించారు. చంటి పిల్లలకు తల్లిపాలు ఇచ్చేందుకు అమ్మకు గౌరవంగా భావిస్తూ వారు ప్రత్యేక గదిని ఏర్పాటుచేశారు. జిల్లా గవర్నర్ మేడిశెట్టి రామకృష్ణ, అంతర్జాతీయ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పులి మామిడి రమేశ్‌శెట్టి, స్థానిక అధ్యక్షుడు సూరంపల్లి నవీన్‌కుమార్, రీజియన్ చైర్‌పర్సన్ నీలేశ్‌శెట్టి, జోన్ చైర్‌పర్సన్ కల్వ రాఘవేంద్ర, వనితాక్లబ్ అధ్యక్షుడు వీణశ్రీ, కార్యదర్శ రాముని అర్చన ముఖ్యఅథితులుగా హాజరై ' అమ్మకుగౌరవం' గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్టాండ్‌లో చంటిపిల్లల తల్లులు తమ శిశువులకు పాలు ఇచ్చేందుకు అనేక ఇబ్బందులు పడతారని, అలాంటివారికి తమ సంస్థ తరపున ఏదైనా చేయాలనే సదుద్దేశంతో గదిని ఏర్పాటుచేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ కార్యదర్శి పవన్‌కుమార్, కోశాధికారి యెలిశెట్టి రామ్మోహన్, వనితాక్లబ్ కోశాధికారి ప్రొద్దుటూరు సుమశ్రీ, ప్రతినిధులు సింగోటం శెట్టి, సూరంపల్లి నరేశ్‌కుమార్, నాగరాజు, సూరంపల్లి రమేష్, వెంకటస్వామి పాల్గొన్నారు.

దేవస్థానం భూముల కిస్తులు చెల్లించాలి

- ఎండోమెంట్ అధికారి రాజేశ్వర్ శర్మ

పెద్దమందడి, డిసెంబర్ 22: మండలకేంద్రంలో చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం భూముల రకాలు (కిస్తులు) చెల్లించాలని ఈవో రాజేశ్వర్‌శర్మ అన్నారు. మండలంలోని దొడగుంటపల్లి గ్రామ ఆంజనేయస్వామి ఆలయం వద్ద శుక్రవారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానం ఎండోమెంట్ భూములు ఉన్న కౌలు రైతులు కిస్తులు చెల్లించి రసీదు తీసుకోవాలన్నారు. దేవస్థానం భూములు కౌలు తీసుకున్న రైతులు చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు సహకరించాలన్నారు. ఈ నెల 24నుంచి 27వతేదీ వరకు స్వామి బ్రహ్మోత్సవాలు ఉన్నందున కౌలు రైతులు డబ్బులు చెల్లించాలన్నారు. ఉదయం 8గంటల నుంచి ఆలయం వద్ద ఎండోమెంట్ అధికారికి చెల్లించి రసీదు పొందాలన్నారు. బకాయిలు ఉన్న రైతులు కూడా డబ్బు లు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో జానకీరాములు, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహారెడ్డి, చెన్నారెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

ఆత్మకూరు, డిసెంబర్ 22: ఆత్మకూరు వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో 80 మంది రక్తదానం చేశారు. అదేవిధంగా నేత్రదానానికి 20 మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. వివేకానంద సేవా సమితి ప్రతినిధులు ముందుగా స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రక్తదాతలకు పండ్లు, జ్యూస్‌లు అందించారు. కార్యక్రమంలో శ్రీను, రాజేశ్, రమేశ్, లక్ష్మీనారాయణ, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు నాగరాజు, వెంకటేశ్, లక్ష్మీనారాయణ శెట్టి, ఓరుగంటి ప్రవీణ్, కట్ట చంద్రశేఖర్, తాండూరు సహదేవుడు, ఓరుగంటి కిశోర్, కౌకుంట్ల యశ్వంత్, రవి, జగదీశ్, గోపాలకృష్ణ ఆర్యవైశ్య మహిళాసంఘం ప్రతినిధులు అన్నపూర్ణ, వీణ, జయశ్రీ పాల్గొన్నారు.

కొవిడ్‌పై అప్రమత్తంగా ఉండాలి

గద్వాల అర్బన్, డిసెంబర్ 22 : కొవిడ్ వైరస్‌పై అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ కిశోర్‌కుమార్ దవాఖాన వైద్యులు, సిబ్బందికి సూచించారు. జిల్లా కేంద్రంలోని వైద్యులు, సిబ్బందితో కొవిడ్ వైరస్‌పై శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొవిడ్ వైరస్ వ్యాపించే అవకాశం ఉందని, అందుకని వైద్యులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైరస్‌కు సంబంధించిన మందులు,ఆక్సిజన్ తదితర పరికరాలను అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. కొవిడ్ బారిన రోగులకు చికిత్స అందించి సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైద్యులు వృశాలి, శోభారాణి, శ్యాం, నవీన్ క్రాంతి ఉన్నారు.

సేవాభావంతోనే సంతృప్తి

పాన్‌గల్, డిసెంబర్ 22 : ఎంత సంపాదించామని కాదు, సమాజానికి ఎంత సేవ చేశామనే సంతృప్తి చాలని అమెరికన్ డాక్టర్ సురేఖ, డాక్టర్ జెఫ్రి దంపతులు అన్నారు. ప్రజల కోసం మండలంలోని రేమద్దులలో రూ.80లక్షల సొంత ఖర్చులతో నూతనంగా నిర్మించిన లక్ష్మీదేవి దవాఖానను శుక్రవారం వారు ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ సురేఖ మాట్లాడుతూ జన్మనిచ్చిన ఊరుకు సేవచేయాలనే ఉద్దేశ్యంతో తన తల్లి లక్ష్మీదేవి జ్ఞాపకార్థంగా రేమద్దులలో 10పడకల దవాఖానను నిర్మించి పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తామని తెలిపారు. అంబులెన్స్ సదుపాయాలతో పాటు ఈ దవాఖానలో అన్ని రకాల రోగులకు ఉచితంగా వైద్యం అందిస్తామని తెలిపారు. సమావేశంలో డాక్టర్లు అజయ్, అరుణ్, మురళి, సర్పంచ్ మంజుల, సుధారాణి, ఉపసర్పంచ్ రాంబాబు, నాయకులు తిరుపతయ్య, మధుసూదన్‌రెడ్డి, గోపాల్‌రావు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

పాన్‌గల్, డిసెంబర్ 22 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ అన్నారు. మండలంలోని తెల్లరాళ్లపల్లిలో శుక్రవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు భీమయ్య, బాల్యానాయక్, జంబులయ్య, భీమయ్య, శేఖర్‌యాదవ్, నాగన్న, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

3న నాటక ప్రదర్శన

వనపర్తి, డిసెంబర్ 22 : జిల్లాకేంద్రంలో జనవరి 3న అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ ఆధ్వర్యంలో సంగం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన నిర్వహించనున్నట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని సురవరం సాహితీ కళాభవన్‌లో సాయంత్రం 5:30గంటలకు డాక్టర్ అంబేద్కర్ జీవిత చరిత్ర సంగం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన ఉంటుందని ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కో రారు

జూరాలకు స్వల్ప ఇన్‌ఫ్లో

ధరూర్, డిసెంబర్ 22 : జూరాల ప్రాజెక్ట్‌కు వరద స్వల్పంగా కొనసాగుతోంది. శుక్రవారం ఎగువ నుంచి 66క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 7.798 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 4.091 టీఎంసీల నీరు ప్రాజెక్ట్‌లో నిల్వ ఉన్నది.

ఆర్డీఎస్‌లో తగ్గుతున్న నీటి మట్టం

అయిజ, డిసెంబర్ 22 : కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టలో నీటి మట్టం తగ్గుతోంది. ఎగువ నుంచి నీటి ప్రవాహం నిలిచిపోవడంతో ఆనకట్టలో నీటి మట్టం క్రమేపీ తగ్గుతోంది. శుక్రవారం ఆర్డీఎస్ ఆనకట్టకు ఇన్‌ఫ్లో నిలిచిపోగా, ఆర్డీఎస్ ప్రధానకాల్వకు నీరు స్వల్పంగా చేరుతోంది. ప్రస్తుతం ఆనకట్టలో 3.8 అడుగుల మేర నీటి నిల్వ ఉన్నట్లు ఆర్డీఎస్ ఏఈ రాందాస్ తెలిపారు. తుమ్మిళ్ల పథకం పంప్ ద్వారా నీటి విడుదల కొనసాగుతుందని తెలిపారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

వడ్డేపల్లి, డిసెంబర్ 22 : శాంతినగర్‌లో శుక్రవారం జరగాల్సిన సర్వసభ్యసమావేశం వాయిదా పడింది. సమావేశానికి ఎంపీపీ రజితమ్మ హాజరైనా ఇతర సభ్యులు హాజరు కాక పోవడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీడీవో రవీంద్ర తెలిపారు. తిరిగి ఈ నెల 29న సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

వనపర్తి టౌన్, డిసెంబర్ 22 : జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో శనివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రామ మహేశ్వర్‌రెడ్డ